క్లుప్తంగా

అధికారుల ఉదాసీనం.. గండి పూడ్చిన రైతులు



పెడన: భారీ వర్షాలకు పెడన మండలంలోని ఇసుకపల్ర డ్రెయిన్‌కు గండిపడింది. ఈ విషయం ఆల్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. శనివారం రాత్రి గండిపడగా ఆదివారం ఉదయం సమాచారం ఇచ్చినా స్పందించలేదని రైతులు తెలిపారు. చేసేదిలేక రైతులే గండిని పూడ్చుకున్నారు.

నేటి నుంచి కౌన్సెలింగ్

భావదేవరపల్లి(నాగాయలంక): ఏపీ మత్స్య విశ్వవిద్యాలయం అందించే ఫిషరీస్ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశం కోసం అర్హులైన అభ్యర్థులకు మండలంలోని భావదేవరపల్లి ఎంవీకే రావు మత్స్య పాలిటెక్నిక్ కళాశాలలో 3వ తేదీ నుంచి 13 వరకు స్పాట్ కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చంద్రశేఖరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి 22 సంవత్సరాల వయస్సు లోపు పదో తరగతి, తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మత్స్య పాలిటెక్నిక్ కోర్సులలో చేరేందుకు సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ పాలిటెక్నిక్ కాలేజీలో చేరేందుకు ఇదొక మంచి అవకాశమని, అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి

కృత్తివెన్ను: గ్రామాలలో వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలిన ఎస్ఐ పైడిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సింగిల్‌విండో అనుమతులు తప్పనిసరి అన్నారు.

నాటుసారా స్వాధీనం..

మండల పరిధిలోని చినగొల్లపాలెం గ్రామంలో బొల్లా వెంకటేశ్వరరావు ఇంటి వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ఐదులీటర్ల నాటుసారాను సీజ్‌చేసినట్లు ఎస్ఐ పైడిబాబు తెలిపారు. సారాను సీజ్ చేసి నిందితుణ్ణి అరెస్ట్‌చేసి కేసు నమోదు చేశామన్నారు.

నకిలీ నామినీల పేరుతో రూ.54 లక్షలు విత్‌డ్రా

చిలకలపూడి(మచిలీపట్నం): నకిలీ నామినీల పేరుతో బ్యాంకులో డిపాజిట్‌ను విత్‌డ్రా చేసిన వ్యక్తులపై కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని రాబర్ట్‌సన్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ కె.ఏసుబాబు కథనం మేరకు.. మచిలీపట్నం గొడుగుపేటకు చెందిన వేమూరి లక్ష్మీతులసి పాతూరి రమాసుందరి నామినీగా పెట్టి స్టేట్ బ్యాంక్ బజార్ బ్రాంచ్‌లో సుమారు రూ.54 లక్షలు డిపాజిట్ చేశారు. ఇటీవల లక్ష్మీతులసి మరణించారు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన కట్టా దుర్గారావు, కాగిత మహేష్, జి.వేణు, డి.పవన్ కుమార్, కాత్యాయిని, ఫణీంద్ర కలిసి రమాసుందరి పేరుతో నకిలీ నామినీ పత్రాలు, ఆధార్ పత్రాలు సృష్టించి బ్యాంకులో డిపాజిట్ మొత్తాన్ని డ్రా చేసుకున్నారు. అసలు నామినీ అయిన రమాసుందరి డిపాజిట్ల విషయంపై బ్యాంకుకు వెళ్లటంతో తన పేరున నకిలీ పత్రాలు సృష్టించి డిపాజిట్లను తీసుకున్నట్లు బ్యాంకు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. కట్టా దుర్గారావు, కాగిత మహేష్, జి.వేణు, డి.పవన్‌కుమార్, కాత్యాయిని, ఫణీంద్రపై బ్యాంక్ చీఫ్ మేనేజర్ రమణరావు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్‌పేట పోలీసులు చీటింగ్, ఫోర్జరీ సెక్షన్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తీరం అల్లకల్లోలం

- భయం గుప్పెట్లో దివిసీమ
- క్షణం క్షణం భయం భయంగా కరకట్టపైనే ప్రజల పహారా
- పలుచోట్ల కోతకు గురవుతున్న కరకట్ట



హంసలదీవి - ఉల్లిపాలెం మధ్య ఉగ్రరూపం దాల్చిన కృష్ణానది

అవనిగడ్డ: వరద ఉధృతి దివిసీమ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా దిగువకు రికార్డు స్థాయిలో వరద నీరు వదలడంతో నియోజకవర్గ ప్రజలు భయం గుప్పెట్లో గడుపుతున్నారు. వరద నీరు దివిసీమ కరకట్టను అతలాకుతలం చేస్తోంది.

ఆందోళన కలిగిస్తున్న కరకట్ట లీకులు..

అవనిగడ్డ మండలంలోని వేకనూరు, గుడివాకవారిపాలెం, అవనిగడ్డ, బొబ్బర్లంక, విశ్వనాథపల్లి, ఉల్లిపాలెం ప్రాంతాల్లో కరకట్ట పలుచోట్ల లీకులు కావడంతో స్థానికులు ఇసుకబస్తాలతో రక్షణ చర్యలు చేపట్టారు.బలహీనంగా ఉన్న కరకట్టలను బలోపేతం చేసేందుకు 15 వేల ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు ఇరిగేషన్ డీఈ రావెళ్ల రవికిరణ్ తెలిపారు. మహిళలు సైతం కరకట్టపై కాపలా కాస్తున్నారు.

వరద నీటిలో గ్రామాలు..

అవనిగడ్డ మండల పరిధిలోని ఎడ్లంక, దక్షిణ చిరువోలులంక, పులిగడ్డ పల్లెపాలెం, రేగుల్లంక, వసుమట్ల, మోపిదేవి మండలం బొబ్బర్లంక, కె.కొత్తపాలెం, మోపిదేవి వార్పు, చల్లపల్లి మండలం ఆముదార్లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. పులిగడ్డ అక్విడెక్టు వద్ద 28 అడుగుల మేర వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లోని జింకపాలెం రోడ్డు వరద ఉధృతికి కోతకు గురైంది. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పలు వరద ముంపు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాలను పరిశీలించి భోజన వసతుల గురించి తెలుసుకున్నారు.

హంసలదీవి–ఉల్లిపాలెం మధ్య భారీ కోత

కోడూరు: కృష్ణానదికి విడుదల చేసిన భారీ వరద కారణంగా హంసలదీవి- ఉల్లిపాలెం గ్రామాల మధ్య కృష్ణా కరకట్టకు భారీ కోత ఏర్పడింది. హంసలదీవి- ఉల్లిపాలెం గ్రామాల మధ్య కరకట్టకు భారీ మలుపు ఉండడంతో వరద నీరు వచ్చి కరకట్టను బలంగా తాకుతున్నాయి.

120 మీటర్ల మేర మరో కట్ట నిర్మాణం

వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతుండడంతో కరకట్టకు గండి పడే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేశారు. దీంతో యుద్ధప్రాతిపదికన కరకట్టను ఆనుకుని కరకట్ట మలుపు ప్రాంతంలో సుమారు 120 మీటర్ల మేర నూతన కట్టను నిర్మించారు. గ్రామాల్లో ప్రత్యేక బస్సులను కూడా సిద్ధంగా ఉంచారు. డ్రైనేజీ ఈఈ ఆర్.విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈ రావెళ్ల రవికిరణ్, తహసీల్దార్ శ్రీనునాయక్, ఎంపీడీఓ ఆర్.శ్రీనివాసరావు, ఎస్ఐ శిరీషతో పాటు మత్స్యశాఖ, సచివాలయ, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది పనులను పర్యవేక్షించారు.

పొలాలను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే

గూడూరు: పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి ఎంపీ వల్లభనేని బాలశౌరి గూడూరు మండలం తరకటూరు, గూడూరు ప్రాంతాల్లో ముంపు బారిన పంట పొలాలను పరిశీలించారు. మాజీ డెప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, తహసీల్దారు డి.రాజేశ్వరి, ఏఓ జి.వి.శివప్రసాద్, కూటమి నాయకులు పోతన లక్ష్మీనరసింహస్వామి, పోతన రామోజీ, దాసరి సాయిరామ్ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో ముంపు బారిన పొలాల్లో పంట ఇప్పట్లో బయట పడే పరిస్థితి కనిపించడం లేదు.

వైద్యశిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో..

కె.కొత్తపాలెం(మోపిదేవి): కె.కొత్తపాలెం, కొక్కిలిగడ్డ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని డీఎంహెచ్‌వో గీతాభాయి సోమవారం సాయంత్రం సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో 24 గంటలూ ఉచిత వైద్య శిబిరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.

చిలకలపూడి(మచిలీపట్నం): మండల పరిధిలో మొత్తం 3,720 హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన ప్రాథమిక అంచనాల ప్రకారం మండల పరిధిలోని 518 హెక్టార్లలో వరి, 242 హెక్టార్లలో వేరుశనగ వర్షం కారణంగా ముంపునకు గురైనట్లు తెలిపారు. పొలాల్లో నీరు నిలబడి ఉండటంతో అంచనాలు రూపొందించేందుకు అవకాశం లేకుండా పోయిందని, నీరు పోయిన తరువాత అంచనాలు రూపొందించటం జరుగుతుందన్నారు.

గొర్రెల కాపరులను రక్షించిన అధికారులు

పాపవినాశనం(ఘంటసాల): కృష్ణానది వరదల్లో చిక్కుకున్న గొర్రెల కాపరులు పడవల్లో ప్రయాణించి క్షేమంగా పాపవినాశనం వద్ద ఒడ్డుకు చేరుకున్నారు. ఘంటసాల, చల్లపల్లి మండలాలకు చెందిన గొర్రెల కాపరులు కొల్లూరు మండల పరిధిలోని రావిలంకలో వరదల్లో చిక్కుకున్నట్లు పాపవినాశనం గ్రామస్తులు సోమవారం అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన తహసీల్దార్ బి.విజయప్రసాద్ చల్లపల్లి మండల తహసీల్దార్‌తో మాట్లాడి బోట్లను ఏర్పాటు చేసి పంపించారు. నలుగురు గొర్రెల కాపరులతో పాటు 50 గొర్రెలు, పశువులను పడవల్లో ఒడ్డుకు చేర్చారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

కృత్తివెన్ను: అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం మునిపెడ, నీలిపూడి, కొమాళ్లపూడి, సీతనపల్లి పంచాయతీలలో నీటమునిగిన వరిపొలాలనుపరిశీలించారు. కాగిత మాట్లాడుతూ ప్రతి రైతు వివరాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా గుర్తించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు.



మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో నీటమునిగిన చర్చి, భవనాలు



నాగాయలంక మండలం కృష్ణానది వరద ఉధృతికి భారీ కోతకు గురైన జింకపాలెం రోడ్డు




ఇసుక మూటలు ఇప్పించాలని ఎంపీడీవోను కోరుతున్న సర్పంచ్ శ్రీనివాసరావు



కరకట్టను ఆనుకుని నిర్మించిన మరో కట్ట

నాగాయలంక ఘాట్ మునక



నాగాయలంకలో పూర్తిగా మునిగే ముందు 14అడుగుల కృష్ణవేణి విగ్రహం

నాగాయలంక: స్థానిక శ్రీరామపాద క్షేత్రం ఘాట్ పరిసరాలు అల్లకల్లోలంగా మారాయి. నాగాయలంక ఆరవ వార్డులో చినకరకట్ట కింద నది ఒడ్డున నివశించే మత్స్యకారుల గృహాల దరికి సోమవారం వరదనీరు చేరింది. ఆక్వా కేజ్ కల్చర్‌కు చెందిన నాలుగు కేజ్‌లు వరద ప్రవాహానికి ధ్వంసమైనట్లు రైతు తలశిల రఘుశేఖర్ చెప్పాడు. సాలిపేట సమీపంలో పశువులు వరద నీటిలో చిక్కుకోవడంతో పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక, ఈఓపీఆర్డీ కె.అప్పలనరసమ్మ ఆధ్వర్యంలో బయటకు రప్పించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రంలో 107 మందికి భోజన వసతి కల్పించారు. తహసీల్దార్ ఎం.హరనాథ్ నేతృత్వంలో ఎస్.ఐ కె.రాజేష్ వీఆర్వోలు, ఫిషరీస్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోండి

వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము

పెడన: భారీ వర్షాలకు పెడన నియోజకవర్గంలోని రైతులకు అపార నష్టం వాటిల్లిందని, తక్షణం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము కోరారు. సోమవారం ఆయన నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి పెడన ఇన్‌చార్జి తహసీల్దారు కె.పూర్ణచంద్రరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంతో కష్టపడి పంటలను కాపాడుకుంటూ వచ్చిన రైతులు వరదల కారణంగా పంట నష్టపోయారన్నారు. పంట పొలాల్లో నీరు నిలిచి బయటకు వెళ్లని దుస్థితి నెలకొందన్నారు. పంట నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెడన నియోజకవర్గంలోని పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తహసీల్దార్ పూర్ణచంద్రరావుకు వినతి పత్రం అందజేస్తున్న ఉప్పాల రాము, నాయకులు



గూడూరులో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పులిగడ్డ లాకుల వద్ద వృద్ధ దంపతులను కాపాడుతున్న అగ్నిమాపక సిబ్బంది



గూడూరు కస్పా ప్రాంతంలో నీటితో నిండిన పంట పొలాలు



ఘంటసాల మండలం శ్రీకాకుళం వద్ద వరదలో మునిగిపోయిన వైన్ షాపు



పులిగడ్డలో వరద నీటిలో మునిగిన గృహాలు



కోడూరు మండలం విశ్వనాథపల్లిలో కరకట్ట వద్ద గ్రామస్తుల పహరా



కృత్తివెన్ను మండలం అడ్డపర్ర వద్ద చేలో నీటిని బయటకు తోడుకుంటున్న రైతు



కృష్ణమ్మకు పూజలు చేస్తున్న ఎంపీపీ వెంకట కుమారి

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

కె.కొత్తపాలెం(మోపిదేవి)/అవనిగడ్డ: ప్రభుత్వం ఈ విపత్తు నుంచి ప్రజలను కాపాడాలని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఆయన సోమవారం పర్యటించారు. మోపిదేవి మండలంలోని కె.కొత్తపాలెం, బొబ్బర్లంక, మోపిదేవి వార్పు తదితర వరద ముంపు గ్రామాలను సందర్శించారు. కె.కొత్తపాలెంలో బాధితులకు అండగా నిలుస్తామని ధైర్యం కల్పించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. వరద బాధితులకు దాత పారిశ్రామికవేత్త వికృతి శ్రీనివాసరావు తనవంతు సాయంగా రోజూ 1,000 పులిహోర ప్యాకెట్లు అందిస్తున్నారు.

కోడూరు: కృష్ణానదికి వరద విపత్తును ప్రజలందరూ సమన్వయంతో ఎదుర్కొని, అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం ఉల్లిపాలెం–హంసలదీవి గ్రామాల మధ్య కరకట్టకు ఏర్పడిన భారీ కోతను రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని రమేష్‌బాబు సూచించారు. కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో హడావుడి రక్షణ చర్యలు చేపట్టారన్నారు. ఉల్లిపాలెం వద్ద కోత పెరిగి ఆందోళన కలిగిస్తుందని, ఇక్కడ పాలకులు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని రమేష్‌బాబు కోరారు. ప్రాణ, ఆస్తినష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇరిగేషన్ అధికారులను వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, కోడూరు, అవనిగడ్డ పార్టీ మండల కన్వీనర్లు పరిశె మాధవరావు, రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, నేతలు కోట పద్మావతి వరప్రసాద్, కటకం కుటుంబరావు, వెన్నా ప్రసాద్, వెర్రీ శ్రీనివాసరావు, ఇంకొల్లు మురళీకృష్ణ పాల్గొన్నారు.



కరకట్ట కోత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబు, నాయకులు

మరపురాని మహానేత వైఎస్సార్

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లో నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మచిలీపట్నంలో పేర్ని కిట్టు, అవనిగడ్డలో సింహాద్రి రమేష్‌బాబు, పెడనలో ఉప్పాల రాము వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అల్పాహారం పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

-మచిలీపట్నంటౌన్/ పెడన/ అవనిగడ్డ



పెడన బంటుమిల్లి రోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పాలరాము తదితరులు



కోడూరు ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు



చల్లపల్లిలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పులిహోర పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కోడూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



బంటుమిల్లిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు



శ్రీకాకుళంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



మచిలీపట్నం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు చిత్రంలో సలార్‌దాదా, నాయకులు



వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సదరుద్దీన్



ఆకుమర్రులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కారుమంచి కామేశ్వరరావు